



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

ఆదివారం,
మార్చి 9, 2025

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-


## అదానీ, అంబానీలకు దీటుగా తెలంగాణ మహిళల వ్యాపారం

### పరేడ్ గ్రౌండ్స్‌లో 'ఇందిరా మహిళా శక్తి' కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి

### కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మార్చితే బలమైన ఆర్థిక శక్తిగా తెలంగాణ





మహిళా సంఘాల ఆధ్వర్యంలో సోలార్ పవర్ ప్లాంట్లు.. ఆర్టీసీకి అద్దె బస్సులు..

పదేళ్ల చంద్ర గ్రహణం వీడింది.. ఇందిరమ్మ రాజ్యంలో మహిళలకు వెలుగులు

ప్రమాదాలను చూస్తూ పైశాచిక ఆనందంతో ప్రతిపక్షాలు నవ్వుకుంటున్నాయని మండిపాటు

ఇందిరా మహిళాశక్తి మిషన్-2025 పాలసీ ఆవిష్కరణ

ఇందిరమ్మ శక్తి, ఎన్టీఆర్ యుక్తి.. రేవంత్ స్ఫూర్తి

**తెలంగాణను ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చగల శక్తి మహిళలేనని.. రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం లక్ష్యమని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. మహిళలను కోటీశ్వరులను చేస్తే ప్రపంచంలోనే తెలంగాణ రాష్ట్ర బలమైన ఆర్థిక శక్తిగా ఎదుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం నేపథ్యంలో శనివారం సికింద్రాబాద్ పరేడ్‌గ్రౌండ్స్‌లో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన 'ఇందిరా మహిళా శక్తి'కార్యక్రమానికి సీఎం రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. వివరాలు ఆయన మాటల్లోనే..**

"తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంలో పదేళ్ల చంద్రగ్రహణంతో మహిళలు చీకటిలోకి నెట్టబడ్డారు. వారు కనీసం మండల కేంద్రంలోని సమాఖ్య కార్యాలయానికి వెళ్లే పరిస్థితి లేకుండా పోయింది. పదేళ్ల పాటు మహిళాభివృద్ధి జాడలేదు. ఇందిరమ్మ ప్రజాప్రభుత్వంతో

(మిగతా 2వ పేజీలో)



## పార్టీలకతీతంగా ఏకమవుదాం

### కేంద్రం నుంచి నిధులు, ప్రాజెక్టులు, సహాయ సహకారాలు సాధించుకుందాం

రాష్ట్ర ఎంపీల ప్రత్యేక సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పిలుపు

పార్లమెంటులో రాష్ట్ర అవసరాలు, సమస్యలను లేవనెత్తాలి

రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు కలసి రావాలని ఆశిస్తున్నాం

వారం తర్వాత మరో సమావేశం పెడతాం.. ఎంపీలను నేను ప్రత్యేకంగా కలసి ఆహ్వానిస్తా

పెండింగ్ ప్రాజెక్టుల సాధన కోసం వాయిదా తీర్మానం ఇచ్చే అవకాశాన్ని పరిశీలిస్తున్నట్టు వెల్లడి

హైదరాబాద్: "కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్ర అభివృద్ధి కోసం నిధులు, ప్రాజెక్టులు, సహాయ సహకారాలు కావాలి. ఇందుకోసం రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న లోక్‌సభ, రాజ్యసభ సభ్యులు పార్టీలకు అతీతంగా ఏకమవ్వాలి. రాష్ట్ర అవసరాలను, సమస్యలను పార్లమెంటులో లేవనెత్తాలి.."అని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉన్న రాష్ట్ర ప్రాజెక్టులు, నిధుల సాధన కోసం పార్లమెంటు బడ్జెట్ సమావేశాల్లో ఒత్తిడి తెచ్చేందుకు వీలుగా.. రాష్ట్ర ఎంపీలకు సమాచారం అందించేందుకు శనివారం ప్రజాభవన్‌లో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం

(మిగతా 2వ పేజీలో)



## అప్పుల సాకుతో హామీలకు పాతర

రాష్ట్ర అప్పులపై సీఎం పచ్చి అబద్ధాలు

మీరు హామీలిచ్చి మమ్మల్ని అమలుచేయాలంటే ఎలా?

డీలిమిటేషన్‌పై స్టాలిన్, రేవంత్‌లవి బోగస్ మాటలు

కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి

## కాంగ్రెస్‌లో బీజేపీ కోవర్టులు!

### గుజరాత్‌లో రాహుల్‌గాంధీ సంచలన వ్యాఖ్యలు



పార్టీలో ఉంటూ బీజేపీకి పని చేస్తున్నారంటూ ఆగ్రహం

అలాంటి వారు బయటకు వెళ్లి పనిచేయాలంటూ అసహనం

ఇటీవలే మోదీతో తనకు మంచి సంబంధాలున్నాయన్న రేవంత్


అగ్రనేత రాహుల్‌గాంధీ హెచ్చరికలతో

రాష్ట్ర కాంగ్రెస్‌లో కలకలం

రాహుల్ వ్యాఖ్యలు రేవంత్‌కు కూడా వర్తిస్తాయేమోనంటూ చర్చ



## ఇందిరమ్మ రాజ్యంలో మహిళలకు మిగిలింది ఎడతెగని వేదనే: హరీశ్



## 'కనీస వేతనాల' తీర్పును 4 వారాల్లో అమలుచేయండి

సీఎస్, కార్మిక శాఖలకు హైకోర్టు ఆదేశం

## నారీ శక్తికి సలాం

### మహిళా దినోత్సవంలో ప్రధాని మోదీ .. స్త్రీల భద్రతే ప్రాథమ్యమని వెల్లడి



నవాసరీ (గుజరాత్): ఏ సమాజంలోనైనా, దేశంలోనైనా మహిళలను గౌరవించడమే ప్రగతి దిశగా తొలి అడుగని ప్రధాని నరేంద్ర మోదీ అభిప్రాయపడ్డారు. మహిళల సారథ్యంలో సమాజ ప్రగతి దిశగా భారత్ కొన్నేళ్లుగా ముందుకు సాగుతోందన్నారు. "నారీ శక్తికి నా నమస్సులు. మహిళల ఆత్మగౌరవానికి, భద్రతకు, సాధికారతకు మా ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యమిస్తోంది. వారిపై నేరాలకు అడ్డుకట్ట వేసేందుకు నూతన చట్టాల్లో మరిన్ని కఠినమైన నిబంధనలు పొందుపరిచాం. వలస పాలన నాటి కాలం చెల్లిన చట్టాల స్థానంలో తెచ్చిన పూర్తి దేశీయ చట్టాల్లో అత్యాచారం వంటి దారుణ నేరాలకు మరణశిక్షకు వీలు కల్పించాం. ఫాస్ట్ ట్రాక్ కోర్టులు తదితరాల ద్వారా మహిళలకు సత్వర న్యాయం అందిస్తున్నాం. వారిపై తీవ్ర నేరాల్లో 45 నుంచి 60 రోజుల్లోపే తీర్పులు వచ్చేలా చర్యలు చేపట్టాం. విచారణ క్రమంలో

(మిగతా 2వ పేజీలో)



## మహిళల హామీలు ఏమయ్యాయి ::: బండి సంజయ్

# ఘనంగా బీసీ వసతిగృహంలో మహిళ దినోత్సవ వేడుకలు



దేవరకొండ మార్చి 08 వార్త మిర్రర్ : యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి జరుపుల లక్ష్మి-తిరుపతి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా దేవరకొండ నియోజకవర్గం(పట్టణంలోని) బీసీ మహిళ వసతి గృహంలో మహిళ ఉద్యోగులకూ మరియు కార్మికులతో కలిసి కేక్ కట్ చేయించి వారిని శాలువాతో సన్మానించి మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేసినారులి. జరుపుల లక్ష్మి గారు మాట్లాడుతూ ప్రతి మహిళా శక్తి ధీరత్వం, వీరత్వం ,మాతృత్వం కలగిన ఒక ధృడమైన బలం గల మహిళా తెలంగాణ ఉజ్వల భవిష్యత్తు మన మహిళలలే అని ఆమె కొనియాడారు .ప్రజా పాలన ప్రభుత్వంలో మహిళా సాధికారత దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ముందుకు వెళ్తుంది అని తెలియజేసారు. ఆర్టీసీ లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం , గృహ లక్ష్మి ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 కి గ్యాస్ ,కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ఇందిరా మహిళా శక్తి మిషన్ -2025 కొనసాగుతుందని తెలియజేసారు. ఆర్టీసీ లో మహిళా సమైక్య సంఘాల ద్వారా ఇందిరా మహిళా శక్తి ద్వారా బస్సులకు యజమానులను చేసి వారిలో ఆర్థిక వృద్ధి సాధించడం లక్ష్యంగా ముందుకు వెళతామని ఆమె అన్నారు .ఇలా ఎన్నో పథకాల తో తెలంగాణ లో ఇందిరమ్మ ప్రభుత్వం మహిళా అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్తూ దేశానికి తెలంగాణ ప్రభుత్వం ఆదర్శంగా నిలుస్తుందని చెప్పుకొచ్చారు. ఈ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ రేణుక, చందంపేట ఏపిఓ వర లక్ష్మి, జరుపుల తండా మాజీ సర్పంచ్ సరోజ-జగన్ మరియు హాస్టల్ వర్కర్స్ లలిత, రమణమ్మ, విద్యార్థినిలు తదితరులను సన్మానించడం జరిగింది.




## గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో ఘనంగా మహిళా దినోత్సవం

దేవరకొండ మార్చి 08 వార్త మిర్రర్ : దేవరకొండ గిరిజన గురుకుల జూనియర్ కళాశాల సి ఓ ఈ హైస్కూల్లో శనివారం ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. పీఎం శ్రీ లో భాగంగా మహిళా సాధికారత అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయులైన సావిత్రి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎస్ కళ్యాణి మాట్లాడుతూ మహిళా సాధికారత వైపు అడుగులు వేయాలని తెలిపారు. గిరిజన బాలికలు ఉన్నత లక్ష్యాలతో విద్యను అభ్యసించి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినిలు లో అధ్యాపకులు విద్యార్థినిలు నాన్ టీచింగ్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ఆధ్వర్యంలో ఘనంగా మహిళ దినోత్సవ వేడుకలు

## సింగరేణి ఏరియా జీఎం జి దేవేందర్



మందమర్రి మార్చి 8: వార్త మిర్రర్ ప్రతినిధి : మహిళలను ప్రోత్సహించడం లో సింగరేణి సంస్థ నిరంతరం ముందుంటుందని సింగరేణి ఏరియా జీఎం జి దేవేందర్ తెలిపారు. పట్టణంలోని సీఈఆర్ క్లబ్ లో శనివారం సింగరేణి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఏరియా సేవా అధ్యక్షురాలు జి స్వరూప రాణి దేవేందర్ పర్యవేక్షణలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏరియా జీఎం జి దేవేందర్, విశిష్ట అతిథిగా జడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మజ, గౌరవ అతిథులుగా సింగరేణి రామకృష్ణాపూర్ ఏరియా ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ జయవాణి, సిఎంఓఏఐ ఏరియా అధ్యక్షుడు రమేష్ లు హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి, కేక్ కట్ చేసి, వేడుకలు ప్రారంభించారు. అనంతరం అతిధులు మాట్లాడుతూ, స్త్రీలు ఎక్కడైతే గౌరవించబడతారో అక్కడ దేవతలు పూజలందు కుంటా రని, ఎక్కడ స్త్రీలు అగౌరవించబడతారో అక్కడ ఎంత గొప్ప సత్కార్యాలైన ఫలించవని మన సంస్కృతి తెలుపుతుందని తెలిపారు. నేటి సమాజంలో మహిళల పట్ల వివక్షను ఎదుర్కోవాలంటే మహిళలు తమ తమ రంగాల్లో రాణించేందుకు కృషి చేయాలని సూచించారు. సింగరేణి సంస్థ సింగరేణి ఉద్యోగుల భార్యాపిల్లలకే కాకుండా చుట్టుపక్కల గ్రామాల మహిళలకు ఉచితంగా టైలరింగ్, బ్యూటిషన్, మగ్గం వర్క్, ఫ్యాషన్ డిజైనింగ్, డ్రైవింగ్, కంప్యూటర్ వంటి వృత్తి శిక్షణా తరగతులు అందించి, ప్రోత్సహించడం జరుగుతుంద ని తెలిపారు. ఈసందర్భంగా మహిళలకు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అనంతరం మహిళా దినోత్సవ సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీలో గెలుపొందిన మహిళలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచ్ జాయింట్ కార్యదర్శి కంది శ్రీనివాస్, ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, డివైపిఎం ఎండి ఆసిఫ్, సంక్షేమాధికారులు సందీప్, రవికుమార్, రవళి, పర్సనల్ విభాగ కార్యాలయ సూపరింటెండెంట్ రాజలింగు, మహిళలు, మహిళ ఉద్యోగినులు, లేడీస్ క్లబ్ సభ్యులు, సేవా సభ్యులు, ఫ్యాకల్టీ లు పాల్గొన్నారు.



అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా కల్వకుంట్ల కవితకు శుభాకాంక్షలు తెలియజేసిన సామ సురేందర్‌రెడ్డి

## మహిళలు అన్ని రంగాలలో రాణించాలి.. సమానమైన పనికి సమాన వేతనాలు అమలుచేయాలి




వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మార్చి 08 : మహిళలకు సమానమైన పనికి సమాన వేతనం అమలు చేయాలని ఐద్వా యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షురాలు అవ్వారి రామేశ్వరి డిమాండ్ చేశారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని చందన స్కూల్ లో చింతకింది శారద అధ్యక్షతన గా జీవించడం మా హక్కు సెమినార్ నిర్వహించడం జరిగింది. ఈ సెమినార్ ముఖ్య అతిథిగా డాక్టర్ శ్వేతా ప్రియాంక, డాక్టర్ ఉమామహేశ్వరి మాట్లాడుతూ పని ప్రదేశాలలో మహిళల పట్ల వివక్ష వేతన అసమానతలు ప్రపంచంలోనే అత్యధికంగా ఉన్నాయని అన్నారు. పురుషులతో సమానంగా పనిచేస్తున్న వారి వేతనాలలో 40 శాతం మాత్రమే పొందుతున్నారని అన్నారు. భారతదేశంలో మహిళలు పిల్లలపై హింస ఆందోళన కలిగించే స్థాయిలో ఉందన్నారు. సగటున ప్రతి 15 నిమిషములకు ఒక అత్యాచారం నమోదవుతుందన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో పనిచేసే మహిళలు కూడా లైంగిక వేధింపులకు హింస ను ఎదుర్కొంటున్నన్నారు. మహిళలకు అన్ని రంగాలలో సమానమైన పనికి సమాన వేతనాలు అమలు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.ఈ సెమినార్ ముఖ్య అతిథులుగా ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ శ్వేతా ప్రియాంక, ఉమామహేశ్వరి డాక్టర్, చింతకింది ప్రత్యూష,ఐద్వా చౌటుప్పల మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ఐద్వాన్ చౌటుప్పల మున్సిపాలిటీ అధ్యక్షులు చింతకింది శారద, ప్రధాన కార్యదర్శి ఎండి రేష్మ, జిల్లా కమిటీ సభ్యులు బత్తుల జయమ్మ, దొడ్ల అండాలు, భావనలపల్లి సునంద, కొత్త స్వరూప, స్వప్న, పాఠశాల ఉపాధ్యాయులు మహిళలు తదితరులు పాల్గొన్నారు..



## మహిళా శక్తిమాన్ పురస్కార్ అవార్డు అందుకున్న అంజన శ్రీ

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) మార్చి 8 : జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణానికి చెందిన బొమ్మ కంటి అంజనశ్రీ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని జగిత్యాల సిటీ కేబుల్ అధినేత టీవీ సూర్యం-ఉషారాణి దంపతులచే అలాగే కళాశ్రీ ఆర్ట్స్ అధినేత గుండేటి రాజు ఆధ్వర్యంలో మహిళా శక్తిమాన్ పురస్కార్ అవార్డులు శుక్రవారం రోజున జగిత్యాల పట్టణంలోని దేవిశ్రీ గార్డెన్ లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు రాయికల్ పట్టణానికి చెందిన బొమ్మ కంటి అంజన శ్రీని మహిళా శక్తిమాన్ పురస్కార్ అవార్డుతో ఘనంగా సన్మానించారు.

## బీసీ రాజ్యాధికార సమితి కేంద్ర కార్యాలయంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు

**సామాజిక, రాజకీయ కార్యక్రమాల్లో సాహసం చూపిస్తున్న మహిళలను శాలువాలతో ఘనంగా సత్కరించిన మహిళా కమిటీ సభ్యులు**

**బీసీ మహిళలు రాజ్యాధికారానికి ఉద్యమించాల్సిన తరుణం ఇదే**

**బిసి రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేష్**



హైదరాబాదు వార్త మిర్రర్ ప్రతినిధి : బీసీ రాజ్యాధికార సమితి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షురాలు బండారు పద్మావతి నేతృత్వంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని బీసీ రాజ్యాధికార సమితి కేంద్ర కార్యాలయం నందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేశ్ బీసీల బస్తీబాటను సమర్ధవంతంగా నిర్వహిస్తున్న మహిళా నాయకురాళ్లను, సామాజిక సమస్యలను పరిష్కరిస్తున్న నాయకురాళ్లనుశాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం దాసు సురేశ్ మీడియాతో మాట్లాడుతూ ప్రజా పాలనలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు,గృహలక్ష్మి పథకాలతో పాటు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న మహిళా పెట్రోల్ బంకులు,మహిళా సంఘాల నేతృత్వంలో నిర్వహిస్తున్న బస్సుల విధానం ద్వారా మహిళల్లో ఆర్థిక శక్తి పెరిగి స్వేచ్ఛను, సమా నత్వంను, ఆర్థిక స్వాతంత్రాన్ని సాధించగలుగుతున్నారన్నారు. ఇటీవల పార్లమెంటులో చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లను మహిళలకు అమలుపరిచినా బీసీ మహిళలకు సబ్ కోటా లేకపోవడం దురదృష్టకరం అన్నారు. బీసీ మహిళలకు చట్టసభల్లో ప్రత్యేక కోటా సాధించాల్సిన సమయం ఇదే అని పేర్కొన్నారు.రాబోయే పార్లమెంట్ సమావేశాల సందర్భంగా బీసీ మహిళల పోరాటాన్ని ఢిల్లీ కేంద్రంగా తీవ్రతరం చేయనున్నామని పేర్కొన్నారు. గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షురాలు పద్మావతి మాట్లాడుతూ మహిళా బిల్లులో బీసీ మహిళలకు కోట లేకపోవడం, మహిళలకు అన్ని రకాలుగా ప్రభుత్వాలు చేయూతనిచ్చి చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ భాగ్యలక్ష్మి గారు,గోశిక స్వప్న,రాధిక ,నాగమణి ,మాధవి , స్వరూప రాణి, సరపురానిచి ప్యారసాని దుర్గేష్ తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవం

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మార్చి 08 : సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర అమూల్యమైనది. మహిళల ఆరోగ్యం, శ్రేయస్సు ప్రతి ఒక్కరి బాధ్యత" అనే నినాదంతో, అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని బిఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగంలో చౌటుప్పల్ ప్రభుత్వ ఆసుపత్రిలో మహిళలకు బ్రెడ్‌ల పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ, "మహిళలు కుటుంబానికి మాత్రమే కాకుండా, సమాజానికి కూడా మూలస్తంభాలుగా నిలుస్తున్నారు. వాళ్లకున్న స్ఫూర్తి, పట్టుదల, ప్రేమ, త్యాగం వలనే మన సంస్కృతి నిలిచి ఉంది. కేవలం గృహిణులుగా మాత్రమే కాకుండా, వ్యాపారవేత్తలు, శాస్త్రవేత్తలు, నాయకులు, విద్యావేత్తలు, పోలీస్ అధికారులు, సైనికులు ఇలా అన్ని రంగాల్లో మహిళలు తమ ప్రతిభను చాటుతున్నారు.

ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మహిళలకు బ్రెడ్‌లను అందజేస్తూ, వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. మహిళల ఆరోగ్య సంరక్షణ కుటుంబ ఆరోగ్యానికి ప్రతిబింబమని, మహిళల సంతోషమే సమాజ సంతోషమని వారు అన్నారు.ఈ కార్యక్రమాన్ని ఆసుపత్రి సిబ్బంది, రోగులు, వారి కుటుంబ సభ్యులు అభినందించారు. "మహిళా దినోత్సవం సందర్భంగా ఈ విధమైన సేవా కార్యక్రమాలు మహిళల గొప్పతనాన్ని గౌరవించడానికి మంచి ఉదాహరణ" అంటూ పలువురు ప్రశంసించారు

# బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం







వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మార్చి 08 : చౌటుప్పల్ పట్టణం కేంద్రంలోని బిజెపి మున్సిపల్ అధ్యక్షురాలు కడారి కల్పనా ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది.గాంధీ పార్కులో ఏర్పాటు చేసిన సమావేశంలో మహిళలు ప్రజా ప్రతినిధులుగా గెలుపొందిన వారిని వివిధ రంగాలలో రాణిస్తున్న మహిళలను సన్మానించనైనది.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నేటికి మహిళలకు ఎలాంటి పథకాలు అమలు చేయలేదు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత మహిళలపై అత్యాచారాలు హత్యలు, మితిమీరినవి. కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీలు 420 హామీలతో మహిళలని మభ్యపెట్టి అధికారంలోకి వచ్చి ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చలేక పోయింది.రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి మహిళలు తగిన బుద్ధి చెప్పాలని నాయకులను నిలదీయాలని ఈ మహిళా దినోత్సవ సందర్భంగా తెలియజేస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్లేకార్డులతో గాంధీ పార్క్ నుండి తంగడపల్లి రోడ్డు చౌరస్తా వరకు అటు నుండి బస్ స్టేషన్ రోడ్డు మీదుగా చాకలి ఐలమ్మ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి ఐలమ్మ విగ్రహానికి పూలమాలవేసి ఈ రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి తగిన బుద్ధి రావాలని కోరనైనది. రమణ గోని దీపిక, తడక సురేఖ,నూనె మాధవి,పోలోజు గాయత్రి, రేవెల్లి స్వప్న,గోశిక నీరజ,ఊడుగు విజయలక్ష్మి పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవం

రాజపేట, మార్చి 08(వార్త మిర్రర్ నెట్వర్క్ ఇంచార్జ్ ఉప్పల వెంకటేష్ ):

యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు శాలువాతో సత్కరిస్తూ స్త్రీ, అమ్మగా, చెల్లిగా, అక్కగా ఇలా ఎన్నో పాత్రలు సమర్థవంతంగా పోషిస్తూ సామాజిక, రాజకీయ,, ఆర్థిక, సాంకేతిక రంగాలలో సమాన అవకాశాలు సాధిస్తూ అన్ని రంగాలలో పురుషులకు దీటుగా రాణిస్తున్న మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ , మహిళా అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి , గోపగాని బాలమణి , బూర్గు భాగ్యమ్మ , ఆడెపు రమాదేవి , మడవతు రాణి , చల్మడి రేవతి నాయకులు ఎర్రగుకుల జశ్వంత్, కాకల ఉపేందర్, బెడిదే వీరేశం, అంకతి సుదర్శన్, కాకర్ల ఉపేందర్, బూర్గు నర్సిరెడ్డి, మరవతు లక్ష్మణ్, కాకర్ల కమలాకర్, మొగిలి నాగరాజు, సర్పంచ్ రాజు, పెద్దలు, రాజు నాయకులు పాల్గొన్నారు



## మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలను సన్మానించిన - రహీమ్ షరీఫ్

సంస్థాన్ నారాయణపుర్, మార్చి 08(వార్త మిర్రర్ నెట్వర్క్ఇంచార్జ్ ఉప్పల వెంకటేష్ )

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపుర్ మండలం కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా స్థానిక ప్రభుత్వ వైద్యశాలలోనీ మహిళా సిబ్బందికి కాంగ్రెస్ పార్టీ మైనార్టీ మునుగోడు నియోజకవర్గ నాయకులు ఎండి రహీం షరీఫ్ ఆధ్వర్యంలో శాలువాలు కప్పి ఘన సన్మానం చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం రహీమ్ షరీఫ్ మాట్లాడుతూ మహిళలు అందరు సమాజంలోని అవకాశాలను అందుకుని ఆదర్శవంతంగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కైసర్, మహిళలు, వృద్ధులు తదితరులు పాల్గొన్నారు.



## జర్నలిస్ట్ సంతోష్ కుటుంబానికి కాప్రా ప్రెస్ క్లబ్ రూ.32,116 ఆర్థిక సహాయం

కాప్రా,వార్త మిర్రర్,మార్చ్ 08:సీనియర్ జర్నలిస్టు,ఎస్ వన్ రిపోర్టర్ కూరెల్లి సంతోష్ కుమార్ గౌడ్ అకాల మృతి పట్ల కాప్రా ప్రెస్ క్లబ్ సంతాపాన్ని తెలియజేసింది.శనివారం సీనియర్ జర్నలిస్ట్ సంతోష్ కుమార్ ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి,సానుభూతి తెలియజేశారు. కాప్రా ప్రెస్ క్లబ్ జర్నలిస్టులు అందించిన రూ 32,116 ఆర్థిక సహాయాన్ని క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు పటేల్ నరసింహా యాదవ్,దొమ్మాటి కిరణ్ కుమార్,కోశాధికారి యాటరాజు ఆధ్వర్యంలో సంతోష్ కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా కాప్రా ప్రెస్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ సంతోష్ మృతి బాధాకరమని పేర్కొంటూ ఆయన కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని తెలిపారు.కాప్రా ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు పటేల్ నరసింహ యాదవ్,డి.కిరణ్ కుమార్, కోశాధికారి యాట రాజు,కాప్రా ప్రెస్ క్లబ్ సభ్యులు బెలిదే అశోక్,ఎంపల్లి పద్మా రెడ్డి,గుమ్మడి హరిప్రసాద్,కె.వెంకటేష్, కీర్తి శ్రీనివాస్,జి.శ్రీనివాసరావు,జి.రోజా రాణి,వి.రామచంద్ర మూర్తి, వెంకటాపురం రవి,గంగి కృష్ణ,పి.దిలీప్ కుమార్,డి. శ్రీనివాసరావు, జి. ఆంజనేయులు, ఎన్.నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం

మిర్యాలగూడ మార్చి 8:-( వార్త మిర్రర్) అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సిపిఐ పార్టీ కార్యాలయంలో మహిళా సమాఖ్య జెండాను నాయకురాలు దాసర్ల దుర్గమ్మ ఆవిష్కరించారు. పార్టీ నాయకులతో కలిసి మహిళలందరూ సిపిఐ కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు ఈ సందర్భంగా నాయకులు దాసర్ల దుర్గమ్మ, ఎస్కే.షమీం, బంటు రాజేశ్వరి, ఎర్రబోతు పద్మ మాట్లాడుతూ నేటికీ మహిళలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు పెద్దపీట అంటూ చెప్పి అమలు చేయడంలో వెనుకంజ వేస్తున్నారన్నారు.మహిళల మీద జరుగుతున్న దాడులను ఖండిస్తూ ప్రభుత్వాలపై తీరు మారకపోతే మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో మహిళల తరపున నిలబడి పోరాటాలు నిర్వహిస్తామని వారన్నారు కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు రైతు సంఘం నాయకులు బిల్లా కనకయ్య, గుమ్మకొండ అంజమ్మ, కిష్టమ్మ, కోటమ్మ, సైదమ్మ, హనీ, పద్మ, సాలమ్మ, నీలమ్మ, చింటూ, గువ్వల వెంకటయ్య, కట్ట ఇద్దయ్య పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని ఓమౌజయాః విశ్వమహిళా సేవాసమితి సేవా కార్యక్రమం



గోధుమకుంట, 08 మార్చి 2025: శ్రీ శ్రీ శ్రీ పరమపూజ్య మహాప్రేమావతార స్వయంభూః ఆదిపరబ్రహ్మ జైమహావిభోశ్రీః వారి దివ్యానుగ్రహంతో, అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఓమౌజయాః విశ్వమహిళా సేవాసమితి ఆధ్వర్యంలో గోధుమకుంట గ్రామంలో ప్రత్యేక సేవా కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో గ్రామస్థుల ఆర్థిక స్వావలంబనకు మద్దతుగా మహిళలకు కుట్టు మెషీన్లు పంపిణీ చేయడం జరిగింది. మహిళలు ఆర్థికంగా స్వయం సంపూర్ణులుగా ఎదగాలనే దృఢ సంకల్పంతో, జీవనాధారాన్ని అందించేందుకు ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టారు.అంతేకాక, పేద కుటుంబాలకు చెందిన, పదవ తరగతిలో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు ఉచిత సైకిళ్లు బహూకరించడం జరిగింది. ఈ సందర్భంగా, గోధుమకుంట గ్రామానికి చెందిన హేమలత, అశ్విని లకు కుట్టు మిషన్లు, శిరీషకు ఈ సైకిల్ అందజేయడం జరిగింది.సమాజ సేవను పరమధర్మంగా నమ్మిన 'ఓమౌజయాః ఏకోపాసన మహాధర్మ శ్రీసంస్థాన్ ఫౌండేషన్' ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ మహోన్నత కార్యక్రమంలో ఓమౌజయాః శ్రీభవతి క్షేత్రం నిర్వహకులు శ్రీ ఋషి ప్రజ్ఞానంద స్వామి గారు, ఓమౌజయాః విశ్వమహిళా సేవాసమితి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి అనుప గారు, సెక్రటరీ శ్రీమతి జ్ఞానేశ్వరి గారు, మరియు విశ్వ మహిళా సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.

## భువనగిరి మండలంలో ఎండిపోయిన పొలాలను పరిశీలించిన- మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి

### అప్పులు చేసి పంటకు పెట్టుబడి పెడితే.. దిగుబడిగా కన్నీళ్లు వస్తున్నాయి



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి గణేష్ సాగర్

భువనగిరి మండలం లోని పలు గ్రామాల్లో ఎండిపోయిన వరి పొలాలను మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులతో కలిసి పరిశీలించారు. హన్మపురం, మన్నెవారిపంపు,



వడపర్తి, చందుపట్ల, బండ సోమారం, గౌస్ నగర్, ఎర్రబెల్లి, నాగిరెడ్డిపల్లి, గ్రామాలలో పంటలను పరిశీలించి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పైళ్ళ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ రాగానే కాని కాలం, కష్టకాలం మొదలైందని అన్నారు, రైతులు అప్పులు తెచ్చి పెట్టుబడి పెడితే కన్నీళ్లు దిగుబడిగా వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు, ఎ రైతును కలిసిన వారి కండ్ల వెంబడి నీరు కారుతున్నాయని తెలిపారు, కాంగ్రెస్ ప్రభుత్వం కెసిఆర్ మీది కక్ష, కాలేశ్వరం మీది కోపంతో ప్రాజెక్టులను ప్రభుత్వం ఎండబెడితే దాని ఫలితం కర్షకులు రైతులు కన్నీటి పర్వతం అయితున్నారని అన్నారు, నష్టపోయిన రైతులను ప్రభుత్వాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు, సురపల్లి రమేష్, ఓం ప్రకాష్ గౌడ్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షులు బాత్క అశోక్ యాదవ్, గ్రామ శాఖ అధ్యక్షులు, రైతు సంఘం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఎండిపోయిన వరి పంటకు ఎకరానికి 25 వేల రూపాయల నష్ట పరిహారం చెల్లించాలి

### ఎండిపోయిన పంట పొలాలను అధికారులు వెంటనే పరిశీలన చేయాలి

### సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా డిమాండ్

భువనగిరి, మార్చి 08(వార్త మిర్రర్ నెట్వర్క్ ఇంచార్జ్ ఉప్పల వెంకటేష్ ):

జిల్లా వ్యాప్తంగా ఎండిపోయిన వరి పంట పోలాలను సంబంధిత అధికారులు పరిశీలించి ఎకరాకు 25 వేల రూపాయల నష్ట పరిహారం రైతులకు చెల్లించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారము స్థానిక సుందరయ్య భవన్, భువనగిరిలో సిపిఎం భువనగిరి మండల కమిటీ సమావేశం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ అధ్యక్షతన జరగగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ ఎండలు తీవ్రం కావడంతో జిల్లాలో చాలా గ్రామాల్లో రైతులు నాటుపెట్టిన ఎకరాల కొద్దిగా వరి పంట ఎండిపోయిందని ఆవేదన వెలిబుచ్చారు. ఒక్కొక్క రైతు ఎకరానికి 30 వేల రూపాయలకు పైగా పెట్టుబడి పెట్టి బోర్ల కింద, బావుల కింద వరి నాటు పెడితే నీళ్లు తగ్గి వరి ఎండిపోవడంతో రైతులు పెద్ద ఎత్తున ఆవేదన పడుతూ ఆందోళన చెందుతున్నారని ఇప్పటికైనా ప్రభుత్వము అన్ని గ్రామాలను పర్యటించి ఎండిన పొలాలను పరిశీలన చేసి వారికి ఎకరానికి 25 వేల రూపాయలు నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని ప్రభుత్వానికి సూచించారు. రానున్న బడ్జెట్లో బస్వాపురం ప్రాజెక్టుకు 350 కోట్ల రూపాయలు కేటాయిస్తే ప్రాజెక్టు పూర్తి అవుతదని అన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తి కావడం వల్ల యాదాద్రి భువనగిరి జిల్లాలోని సగం మండలాల్లో రైతాంగానికి సాగు నీరు సమస్య పరిష్కారం అవుతుందని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం పార్టీ




ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సిపిఎం పోరుబాట కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని గ్రామాల్లో, పట్టణాల్లో పేరుకపోయినా మౌలిక సమస్యలతో పాటు, ఇండ్లు, ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులు, పెన్షన్ల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. సమస్యల పరిష్కారం కోసం జిల్లాలోని 17 మండల తహశీల్దార్ కార్యాలయల ముందు ఈనెల 27,28, 29 తేదీలలో నిర్వహిస్తున్న "మహా ధర్నా " లో కూడా ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని నర్సింహ కోరారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, మండల కార్యదర్శివర్గ సభ్యులు ఏదునూరి మల్లేశం, కొండ అశోక్, కొండమడుగు నాగమణి, మండల కమిటీ సభ్యులు అబ్దుల్లాపురం వెంకటేష్ , పాండాల మైసయ్య , మోటె ఎల్లయ్య , కొండపురం యాదగిరి, బొల్లెపల్లి లీల, అనాజిపురం శాఖ కార్యదర్శి ఏదునూరి వెంకటేష్ , వడపర్తి శాఖ కార్యదర్శి పాండాల అంజయ్య , నందనం శాఖ కార్యదర్శి కొల్లూరి సిద్దిరాజు తదితరులు పాల్గొన్నారు. పల్లెర్ల అంజయ్య మండల కార్యదర్శి భువనగిరి.



## కాప్రా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సభ్యత్వ రెన్యువల్ ప్రారంభం

### జర్నలిస్టులు నిజాయితీ నిబద్ధతతో ఉండాలి

### కాప్రా ప్రెస్ క్లబ్ సభ్యులకు ప్రమాద బీమా పథకం

కాప్రా,వార్త మిర్రర్,మార్చ్ 08:కాప్రా సర్కిల్ పరిధిలో పనిచేస్తున్న జర్నలిస్ట్ అందరూ నిజాయితీ నిబద్ధతతో తన వృత్తి ధర్మాన్ని పాటించాలని సీనియర్ పాత్రికేయులు, సలహాదారులు ఎంపల్లి పద్మారెడ్డి పేర్కొన్నారు.శనివారం కాప్రా ప్రెస్ క్లబ్ లో అధ్యక్ష కార్యదర్శులు పటేల్ నరసింహ యాదవ్,దొమ్మాటి కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో సభ్యత్వ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్ ఎంపల్లి పద్మా రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టులందరూ తన వార్తలు ద్వారా ప్రజల చైతన్యవంతం చేయాలని కోరారు.ప్రజా సమస్యల పరిష్కారమే పరమావిధిగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. జర్నలిజం అనేది వృత్తి కాదని ఇది సమాజ సేవ అని పేర్కొన్నారు.కాప్రా ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు పటేల్ నరసింహ యాదవ్,డి.కిరణ్ కుమార్,కోశాధికారి యాట రాజు ఆధ్వర్యంలో 2025 కాప్రా ప్రెస్ క్లబ్ సభ్యత్వాన్ని ప్రారంభించారు.కాప్రా ప్రెస్ క్లబ్ సభ్యత్వమును ఎంపల్లి పద్మా రెడ్డి,బెలిదే అశోక్,గుమ్మడి హరిప్రసాద్,కె.వెంకటేష్,కీర్తి శ్రీనివాస్,జి.శ్రీనివాసరావు,జి.రోజా రాణి,వి.రామచంద్ర మూర్తి,వెంకటాపురం రవి,గంగి కృష్ణ,పి.దిలీప్ కుమార్,డి శ్రీనివాసరావు,జి.ఆంజనేయులు,ఎన్.నరేష్ తదితరులు తీసుకున్నారు.ఈ సందర్భంగా కాప్రా ప్రెస్ క్లబ్ సభ్యులకు ప్రమాద బీమా పథకాన్ని త్వరలో అందచేయడం జరుగుతుందని కాప్రా ప్రెస్ క్లబ్ సలహాదారులు బెలిదే అశోక్ తెలిపారు.కాప్రా ప్రెస్ క్లబ్ లోని సభ్యులందరూ 2025 సంవత్సరానికి సంబంధించి సభ్యత్వం తీసుకోవాల్సిందిగా బెలిదే అశోక్ కోరారు.



## మహేశ్వరం నియోజకవర్గం ఐ ఎన్ టి యు సి కార్మిక శాఖ అధ్యక్షుడిగా నడికుడ శివ

### -కేఎల్ఆర్ చేతుల మీదుగా నియామక పత్రం

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి..( సంగిశెట్టి ధనుంజయ్ నేత ) ..మార్చి : 8 ...

మహేశ్వరం నియోజకవర్గం ఐ ఎన్ టి యు సి కార్మిక శాఖ అధ్యక్షుడిగా నడికుడ శివ నియమితులయ్యారు.మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా నడికుడ శివ తన నియామక పత్రాన్ని స్వీకరించారు.ఈ సందర్భంగా నడికుడ శివ మాట్లాడుతూ:-కార్మికుల హక్కుల కోసం నా వంతు కృషి చేస్తాను.కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు,వారి హక్కులను కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ మార్గదర్శకత్వంలో పని చేస్తాను అని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ టీపిసిసి మెంబర్ దేప భాస్కర్ రెడ్డి ,తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ కన్వీనరర్ నందిగామ నర్సింహ్మా ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బొక్క జంగారెడ్డి, మహేశ్వరం మండలం మాజీ ఎస్టీసీఎల్ అధ్యక్షులు రాజు నాయక్ , నాగిరెడ్డిపల్లి గ్రామ ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు శశికాంత్ , నాగిరెడ్డిపల్లి గ్రామ ఉపాధ్యక్షులు కొండూరి గణేష్, నారెడ్డిపల్లి గ్రామ యూత్ అధ్యక్షుడు నడికుడ కార్తీక్, అమీర్పేట్ సోషల్ మీడియా అధ్యక్షులు ఎర్ర నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్ని నడికుడ శివ కి అభినందనలు తెలియజేశారు



## మహిళలు ఆర్థికంగా ,సామాజికంగా ఎదిగేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుంది

### ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

మిర్యాలగూడ మార్చి 8:-( వార్త మిర్రర్)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) రిసోర్స్ పర్సన్, స్వయం సహాయక సంఘాల మహిళలతో సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో శనివారం నిర్వహిస్తున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు వెళ్తున్న బస్సులను జండా ఊపి మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ శనివారం ఉదయం ప్రారంభించారు. మహిళలకు అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణలో మహిళా ప్రభుత్వం ఇందిరమ్మ పాలన కొనసాగుతుందని అన్నారు. మహిళలను ఆర్థికంగా సామాజికంగా బలోపేతం చేసేందుకు మన ప్రజా ప్రభుత్వం నిత్యం కృషి చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎండీ.యూసుఫ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిల శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు దేశిడి శేఖర్ రెడ్డి, జి.జానకిరాంరెడ్డి, మెప్మా టీఎంసి పి.బక్కయ్య తదితరులు పాల్గొన్నారు



## కాప్రా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

### మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

### జర్నలిజంలోకి కూడా మహిళలు రావాలి

కాప్రా,వార్త మిర్రర్,మార్చ్ 08:అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని శనివారం ఉదయం కాప్రా ప్రెస్ క్లబ్ ఆవరణలో మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కాప్రా ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు,ధరణి దినపత్రిక ఎడిటర్ జి.రోజా రాణిని సన్మానించారు.సీనియర్ పాత్రికేయులు ఎంపల్లి పద్మా రెడ్డి మాట్లాడుతూ నింగి నేలలో సగభాగమైన మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని,జర్నలిజం రంగంలో కి కూడా మహిళలు ముందుకు రావాలని ఆయన కోరారు.కాప్రా ప్రెస్ క్లబ్ లో ఉన్న సీనియర్ జర్నలిస్ట్ రోజా రాణి మహిళలను చైతన్యపరిచి ఈ ఈ రంగంలోకి తోడ్కొని రావాలని కోరారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత రోజా రాణి మాట్లాడుతూ తనను ఎంతో ఆదరించి, అభిమానించి మహిళా దినోత్సవ సందర్భంగా సన్మానించిన కాప్రా ప్రెస్ క్లబ్ ప్రతి సభ్యునికి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాప్రా ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు పటేల్ నరసింహ యాదవ్,డి.కిరణ్ కుమార్,కోశాధికారి యాట రాజు,కాప్రా ప్రెస్ క్లబ్ సభ్యులు బెలిదే అశోక్,గుమ్మడి హరిప్రసాద్,కె వెంకటేష్ ,కీర్తి శ్రీనివాస్, జి. శ్రీనివాసరావు,జి.రోజా రాణి,వి. రామచంద్ర మూర్తి,వెంకటాపురం రవి,గంగి కృష్ణ,పి.దిలీప్ కుమార్,డి. శ్రీనివాస రావు,జి.ఆంజనేయులు,ఎన్.నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

చందానగర్ వార్త మిర్రర్ : అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మిరియాల రాఘవా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చందానగర్ లో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు . ఈ యొక్క కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ మిర్యాల రాఘవరావు , డైరెక్టర్స్ శ్రీ మిరియాల ప్రీతం , శ్రీమతి యామిని దివ్య ప్రీతం , అతిథిగా గాలి అనిల్ కుమార్ మరియు కార్పొరేటర్ శ్రీమతి పూజిత జగదీశ్వర్ గౌడ్ హాజరై. ఈ యొక్క కార్యక్రమంలో రాజకీయ, విద్య, వైద్య, వ్యాపార రంగాలలో ఉన్నత స్థితికి చేరుకుని సమాజ సేవ చేస్తున్న మహిళా మణులను సన్మానించుకోవడం జరిగింది. సన్మానం అందుకున్న వారిలో శ్రీమతి పూజిత గౌడ్, శ్రీమతి నాగలక్ష్మి, శ్రీమతి కరుణ , శ్రీమతి వరలక్ష్మి తదితరులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో ఆటలు పాటలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి . పోటీలలో విజేతలైన వారికి బహుమతి ప్రధానం చేయడం జరిగింది.



## సిపిఎం,ఐద్వా ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

మిర్యాలగూడ మార్చి 8:- (వార్త మిర్రర్) మిర్యాలగూడ సీపీఎం కార్యాలయంలో సిపిఎం, ఐద్వా ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా, అంగన్వాడి టీచర్స్, ఆయాలను ఘనంగా శాలువాలతో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డి.మల్లేష్, జిల్లా కమిటీ సభ్యులు డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, బి.పాండు, సిఐటీయు కార్యదర్శి టీ. రామ్మూర్తిలు సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లను వెంటనే కల్పించాలని కోరారు. మహిళలపై అఘాయిత్యాలు అత్యాచారాల నిరోధానికి కఠిన చట్టాలు అమలు చేయాలన్నారు. సన్మానం పొందిన వారిలో అంగన్వాడి టీచర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి బొందు పార్వతి, నాయకులు ఇంద్రపల్లి సైధమ్మ, రషీదా బేగం, లలితమ్మ, రజిత, యాదాబాయిలున్నారు.

# పొలిటికల్ రియల్ హీరో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

### కాలనీ అభివృద్ధిలో విష్ట హొూమ్స్ కుటుంబాల ఐక్యత అభినందనీయం

కాప్రా,వార్త మిర్రర్,మార్చి08:కాలనీలలో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువస్తే వెనువెంటనే స్పందించి వాటి పరిష్కారాన్ని కృషి చేస్తున్న పొలిటికల్ రియల్ హీరో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అని విస్టా హోమ్స్ అధ్యక్ష కార్యదర్శులు రాళ్ల బండి శ్రీనివాస్, వీరబ్రహ్మణులు కొనియాడారు.కాలనీ అంతా ఒక మాట ఒక బాటగా కలిసి అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్న మోడీ విస్టా హోమ్స్ కుటుంబాల ఐక్యతను చూస్తే ముచ్చటేస్తుందని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని శనివారం మోడీ విస్టా ఓమ్స్ లో జరిగిన మహిళా దినోత్సవ వేడుక,సీసీటీవీ కెమెరాల ప్రారంభం, స్వచ్ఛ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చర్లపల్లి కాలనీల సమాఖ్య సిసిఎస్ ప్రతినిధులతో కలిసి పాల్గొన్నారు.విస్టా ఓమ్స్ అధ్యక్షులు రాళ్ల బండి శ్రీనివాస్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విష్ట హొమ్స్ లో మంచినీటి బిల్లు సమస్యపై జలమండలి ఎండి అశోక్ రెడ్డి తో తక్షణమే చర్యలు చేపట్టాలని కోరడం జరిగిందని గుర్తు చేశారు. విష్ట కాలనీ గేట్ నుంచి మెయిన్ రోడ్డు సమస్య విషయమై



చర్యలు తీసుకుంటానన్నారు.ముఖ్యంగా విస్టా హోమ్స్ కుటుంబాలకు ఏ చిన్న సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకువస్తే తక్షణమే పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో చర్లపల్లి కాలనీల సమాఖ్య సిసిఎస్ అధ్యక్షులు ఎంపల్లి పద్మా రెడ్డి,చర్లపల్లి డివిజన్ కన్టెస్టెడ్ కార్పొరేటర్ నేమూరి మహేష్ గౌడ్,పాండాల శివకుమార్ గౌడ్,గంప కృష్ణ,శ్రీకాంత్ రెడ్డి,జైపాల్ రెడ్డి,వీరబ్రహ్మం,కళ్యాణ్ బోన్ల,జై కృష్ణ,వెంకటేష్,మల్లేష్ పాల్గొన్నారు.



## మహిళలు అన్ని రంగాల్లోనూ రాణించాలి

కాప్రా,వార్త మిర్రర్,మార్చ్ 08:మహిళలు అన్ని రంగాల్లోనూ రాణించాలని కాప్రా ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష కార్యదర్శులు నాగేశ్వరరావు,శ్రీనివాసులు పిలుపునిచ్చారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఏఎస్ రావు నగర్ డివిజన్లోని కాప్రా ఆర్యవైశ్య సంఘం,కాప్రా ఆర్యవైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో వాసవి భవన్ లో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకల్లో ఏఎస్ రావు నగర్ కార్పొరేటర్ శిరీష సోమశేఖర్ రెడ్డి,మౌలాలి కార్పొరేటర్ సునీత యాదవ్,ఉప్పల్ కార్పొరేటర్ రజిత రెడ్డి,చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని సామాజిక, ఆర్థిక,సాంస్కృతిక, రాజకీయం తో పాటు వివిధ రంగాల్లో రాణించిన మహిళలను గుర్తించి గౌరవించడం వారిని గుర్తించి ఇచ్చిన ప్రాముఖ్యత వారన్నారు.ఈ కార్యక్రమంలో స్రవంతి,సంధ్య,కవిత,సంగీత ఆర్యవైశ్య సంఘం మహిళా అధ్యక్షురాలు జి.నాగలక్ష్మి,జనరల్ సెక్రెటరీ కె.ఉమా కృష్ణవేణి ట్రెజరర్ ఎం.కృష్ణకుమారి మహిళా సోదరీమణులు సత్తమ్మ,రామారెడ్డి,అరుణ,మున్ని, సంధ్య,గిరిజ,శిరీష,కాప్రా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు నాగేశ్వరరావు,సెక్రటరీ శ్రీనివాస్, ఈశ్వరరావు,నారాయణ గుప్తా,పెద్ది నాగరాజు,పెద్ది శ్రీనివాస్,రవి ప్రకాష్, శ్రీనివాసరావు,కొత్త అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మహిళల సాధికారికతోనే అభివృద్ధి:- డీసీసీ అధ్యక్షుడు శంకర నాయక్

మిర్యాలగూడ, మార్చ్ 8:-( వార్త మిర్రర్) మహిళల సాధికారికతోనే సమాజాభివృద్ధికి సాధ్యమని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేతవత్ శంకర్ నాయక్ అన్నారు.అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకుని బంజారా ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో మహిళా ఉద్యోగినులు,ఉపాద్యాయునిలను స్థానిక లక్ష్మి కళ్యాణ మండపంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని రంగాలలో మహిళలు రాణించాలని పిలుపునిచ్చారు. మహిళల స్వయం సంవృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ కెమిస్ట్రీ హెడ్ ఆఫ్ డిపార్ట్మెంట్ ప్రొఫెసర్ కేతవత్ ప్రమీల,లలిత భాయి,సరోజ, రమ్యశ్రీ,బుజ్జి, నీలా,రంజిత, సుగుణాలను ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్, కిషన్ నాయక్,మక్లా నాయక్,శంకర్ నాయక్,శ్రీనివాస్ నాయక్, సైదా, వెంకట్రాం నాయక్, సైదా నాయక్,బద్దు నాయక్, రాంసింగ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## యలమంచి ఉదయ్ కిరణ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ :అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ, యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకులు యలమంచి ఉదయ్ కిరణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ కు చెందిన జేపీ నగర్, ఏమ్ఏ నగర్, టీఎన్ నగర్, చిరంజీవి నగర్, వీడియా కాలనీ, ఎస్ఆర్ ఎస్టేట్స్, ప్రగతి ఎన్క్లేవ్, మయూరి నగర్, బీకే ఎన్క్లేవ్ కాలనీలోని వివిధ రంగాల్లో సంగీతం, రాజకీయం, ఆశ వర్కర్స్, సామాజికసేవా, బాలగోకులం, ఫిట్నెస్ కోచెస్, సోషల్ మీడియా, ఐటీ శాఖ, కమ్యూనిటీ సర్వీస్, మరిన్ని విభాగాలలో ప్రతిభ కనబరిచిన మహిళలకి అవార్డులను ప్రదానం చేసి శాలువలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ వారు చేసిన సేవ కార్యక్రమాలను ప్రశంసిస్తూ అభినందించారు.ఇలాంటి మంచి కార్యక్రమాలు మున్ముందు మరెన్నో చేసి రాబోయే తరాలకు ఆదర్శంగా నిలిచేలా కృషి చేయాలని కోరారు. మహిళాలకు ఏ అవసరం వచ్చినా అందరికీ అండగా తాను అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యలమంచి ఉదయ్ కిరణ్ టీమ్ సభ్యులు రవి కుమార్, శరత్, వినోద్, వాసు, శ్రీరామ్, రాజేష్, మండూరి, కృష్ణ, వంశీ,సింహాచలం,గురువులు ,ప్రవీణ్,నాగ సాయి, చారి, సాయి,అభిరామ్ తదితరులు పాల్గొన్నారు.



## స్త్రీ లేకపోతే అసలు సృష్టి లేదు!

మిర్యాలగూడ, మార్చి 8 :-( వార్త మిర్రర్) అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మిర్యాలగూడ జ్యోతిబా పూలే భవనంలో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో మహిళలను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బీసీ జేఏసీ కన్వీనర్ మారం శ్రీనివాస్, కో కన్వీనర్ దాసరాజు జయరాజు మాట్లాడుతూ, "స్త్రీ ఎక్కడ గౌరవించబడుతుందో, అక్కడ దేవతలు నివాసం ఉంటారు. స్త్రీ లేకపోతే జననం లేదు, గమనం లేదు, జీవం లేదు, సృష్టే లేదు! సమాజాన్ని కంటిపాపలా కాపాడే స్త్రీమూర్తికి మన వందనం!" అని పేర్కొన్నారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న మహిళలందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ, ప్రతి మహిళ ఆర్థికంగా స్వయం సమృద్ధిగా ఉండాలని, సమాజంలో గౌరవంగా బతకాలనే లక్ష్యంతో అహర్నిశలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. మహిళలందరి ముఖాల్లో చిరునవ్వు వెల్లవిరియాలని, ముక్కోటి దేవుళ్ల ఆశీర్వాదాలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాల తో జీవించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పలువురు మహిళా సోదరీమణులు సుజాత, శారద, నాగలక్ష్మి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.



## అలరించినా వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలు.

మాదాపూర్ వార్త మిర్రర్ : మాదాపూర్ లో ని శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం భరతనాట్యం, కూచిపూడి మరియు హాస్య వల్లరి ప్రదర్శనలు అలరించాయి. టొరంటో, కెనడా నుండి విచ్చేసిన భరతనాట్య కళాకారిణి కుమారి శక్తి సంజన సిరాలా తన ప్రదర్శనలో అర్ధనారీశ్వర స్తోత్రం, దేవి శబ్దం, ప్రదోషం, బృందావని తిల్లాన అంశాలను ప్రదర్శించి మెప్పించారు. హాస్యబ్రహ్మ డాక్టర్ శంకరనారాయణ రచన వ్యాసంగాలలో, హాస్యవల్లరి చేస్తూ 50 వసంతాల పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయనను సత్కరిస్తూ కళానృత్యోత్సవం శ్రీ రాగ రమ్య కల్చరల్ అసోసియేషన్ శ్రీమతి రమ్య గారు డాక్టర్ శంకరనారాయణ హాస్యవల్లరి మరియు కూచిపూడి నృత్య ప్రదర్శనలు నిర్వహిచారు. పుష్పాంజలి, గణపతి కౌతం, నమశ్శివాయతేయ్, ఒకపరి కొకపరి, గణపతి తాళం, అదిగో అల్లదిగో, నగుమోము గలవని, ముద్దుగారే యశోద, ఝమ్ ఝమ్ తనన,అయిగిరినందిని అంశాలను శ్రీమతి రేవతి రామినేని మరియు శ్రీమతి పూర్ణిమ రామకృష్ణ శిష్య బృందం ప్రదర్శించి మెప్పించారు.



## మహిళాదినోత్సవం సందర్భంగా కార్పొరేటర్ పూజిత జగదీశ్వర్ గౌడ్ కు సన్మానం

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ :అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ మరియు యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకులు యలమంచి ఉదయ్ కిరణ్ ఆధ్వర్యంలో హాఫిజ్ పెట్ డివిజన్ కార్పొరేటర్ గా రెండు పర్యాయాలు ప్రజాభిమానం తో గెలుపొంది నిత్యం ప్రజల కోసం అవిశ్రాంతంగా సేవలు అందిస్తున్న మహిళా నాయకురాలు పూజిత జగదీశ్వర్ గౌడ్ ను యలమంచి ఉదయ్ కిరణ్ తన టీం సభ్యుల తో కలసి శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వి.జగదీశ్వర్ గౌడ్ సమక్షంలో ఆమెకు శాలువాతో సత్కరించి, మెమెంటో తో సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ ప్రజా సేవలో శేరిలింగంపల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వి. జగదీశ్వర్ గౌడ్ సతీమణి గా వారు చేసిన ప్రజా సేవా కార్యక్రమాలను ప్రశంసిస్తూ అభినందించారు.ఇలాంటి మంచి కార్యక్రమాలు మున్ముందు మరెన్నో చేసి రాబోయే తరాలకు ఆదర్శంగా నిలిచే మహిళా నాయకురాలు గా ఎదగాలని, ఉన్నత మైన పదవులు అలంకరించాలని అభిలాషించారు.ఈ కార్యక్రమంలో యలమంచి ఉదయ్ కిరణ్ టీమ్ సభ్యులు రవి కుమార్, శరత్, వినోద్ ,వాసు ,శ్రీరామ్, రాజేష్ మండూరి, కృష్ణ,వంశీ, సింహాచలం, గురువులు, ప్రవీణ్, నాగ సాయి, చారి, సాయి, అభిరామ్ తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా, రామచంద్రాపురం హెచ్ఐజి కాలనీలోని దుర్గాబాయి దేశ్ ముఖ్ మహిళా సమితి ఆధ్వర్యంలో జరిగిన మహిళా దినోత్సవ వేడుకలలో కె కృష్ణమూర్తి చారి ఫౌండేషన్ చైర్మన్ మరియు సీనియర్ బిజెపి నాయకులు కే కృష్ణమూర్తి చారి తన ఫౌండేషన్ తరపున పలువురు స్త్రీమూర్తులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి విచ్చేశారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన డిడిఎంఎస్ అధ్యక్షురాలు కాత్యాయని కి, సెక్రటరీ దాక్షాయిని కి మరియు ఆర్గనైజింగ్ కమిటీ అందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు . ఈ కార్యక్రమంలో సునంద కృష్ణమూర్తి, పద్మ దేవేందర్ రెడ్డి, సుజాత, అనిత మరియు పెద్ద ఎత్తున విచ్చేసిన మహిళా సమితి సభ్యులకు మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు.



## ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి.

### - మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

### - మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్

కల్వకుర్తి కడ్తాల్ మార్చ్ 8 వార్త మిర్రర్ ప్రతినిధి:– నేటి సమాజంలో మనిషి ప్రశాంతంగా జీవించాలి అంటే ప్రతి ఒక్కరికి ఆధ్యాత్మిక చింతన తప్పనిసరి అని కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్,లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కడ్తాల్ మాజీ జడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ అన్నారు. కడ్తాల్ మండలంలోని హనుమస్పల్లి హనుమాన్ దేవాలయంలో ప్రతి రెండో శనివారం సత్యనారాయణ రథోత్సవం జరుగుతుంది. ఈ రెండో శనివారం అశోక బిల్డర్స్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి సత్యనారాయణ రథోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జైపాల్ యాదవ్, దశరథ్ నాయక్ తోపాటు స్థానిక నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అశోక బిల్డర్స్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీ నరసింహారెడ్డి డైరెక్టర్ సేవ్య నాయక్ గిరిజన నాయకుడు హన్మ నాయక్ తెలంగాణ యువజన సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు రాఘవేందర్ నాయకులు శంకర్ సక్రు మోహన్ శ్రీను జే డి ఎన్ వ్యవస్థాపక అధ్యక్షులు రమేష్ కృష్ణయ్య రాజు గౌడ్ శ్రీరాములు రామకృష్ణ జగన్ పవన్ శ్రీకాంత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## కల్వకుర్తిలో సీఎం, ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం

కల్వకుర్తి మార్చ్ 8 వార్త మిర్రర్ ప్రతినిధి:–కల్వకుర్తి నియోజకవర్గ కేంద్రం కల్వకుర్తి పట్టణంలో ప్రజల చిరకాల కోరిక అయినటువంటి 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి సహకారంతో రూ" 45కోట్ల50 లక్షలు మంజూరు కావడం జరిగింది. శనివారం రోజు కల్వకుర్తి పట్టణంలోని మహబూబ్ నగర్ చౌరస్తాలో సీఎం రేవంత్ రెడ్డి,మంత్రి వర్యులు దామోదర రాజా నర్సింహా,కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మాజీ సర్పంచ్ లు బృంగి ఆనంద్ కుమార్,యెన్నం భూపతి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కల్వకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి,మాజీ సర్పంచ్ లు జిల్లెల్ల రాములు, దామోదర్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు చిన్న రాంరెడ్డి, మబ్బు రామరాజు, గోరటి శ్రీనివాసులు, రవీందర్, చిన్న,బాలు నాయక్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమాకాంత్ రెడ్డి,ప్రభుత్వ ఆసుపత్రి సభ్యులు రేష్మ,నాయకులు శ్రీధర్ రెడ్డి,శేఖర్ రెడ్డి, సాబెర్, నాని యాదవ్,రావుల కేశవులు,పడకంటి వెంకటేష్, దున్న సురేష్, పెరుమాళ్ళ శ్రీశైలం(జిల్లెల్ల) మహేందర్, పరశురామ్ తదితరులు పాల్గొన్నారు.



## మహిళా అధ్యక్షురాలు జమాల్ పూర్ సునీత ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి..( సంగిశెట్టి ధనుంజయ్ నేత ) ..మార్చి : 8 ...
అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మీర్పేట్ కార్పొరేషన్ లో మహిళా అధ్యక్షురాలు జమాల్ పూర్ సునీత ఆధ్వర్యంలో జిల్లెల్ల గూడ బిఆర్ఎస్ పార్టీ క్యాంపు కార్యాలయం లో మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమనికి మీర్పేట్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ అనిల్ కుమార్ యాదవ్ మాజీ కోఆప్షన్ సభ్యులు రజాక్, బాలరాజు ముఖ్య అతిధులుగా హాజరై మహిళాలకు శలువాలతో ఘనంగా సన్మానం చేసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమం లో కార్పొరేషన్ మహిళా నాయకురాలు మాజీ కార్పొరేటర్లు మేకల విజయ లక్ష్మి,,ధనలక్ష్మి,పద్మ మ్మ, విజయలక్ష్మి, లలిత, నిర్మల, మాధవి, లత, గీత, పద్మ, బిందు,ప్రమిద, మణెమ్మ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా మహిళ దినోత్సవ వేడుకలు

**- ఐక్యత ఫౌండేషన్ ద్వారా రూ" 2,00,000తో విద్యార్థినులకు పునర్ వినియోగించదగిన సానిటరీ కిట్ పంపిణీ.**

**- ముఖ్య అతిథులుగా సివిల్ కోర్టు సీనియర్ జడ్జి శ్రీదేవి, జూనియర్ జడ్జి కావ్య**



కల్వకుర్తి మార్చ్ 8 వార్త మిర్రర్ ప్రతినిధి:– "యత్ర నార్యంతు పూజ్యంతే రమంతే తత్ర దేవతా"అంటూ మహిళా మూర్తులందరికి అందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శు భాకాంక్షలు తెలియజేసిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూస్త్రీ ఎక్కడ గౌరవించబడుతుందో అక్కడ దేవతలను పూజించినట్లేనని మహిళలు కుటుంబాలకే కాదు,దేశానికి వెన్నెముక లాంటి వారని సమాజాన్ని



తీర్చిదిద్దడంలో,అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లడంలో మహిళల బలం,సహనం,శక్తిని అంతర్జాతీయ మహిళా దినోత్సవం కీర్తిస్తుందని పేర్కొంటూ,మహిళలుకుటుంబాలకే కాదు ఎదుగుతున్న దేశానికి కూడా వెన్నెముక వంటి వారని అభివర్ణించారు.మహిళల గొప్పతనాన్ని గుర్తిద్దామని వారికి మద్దతుగా నిలబడి వారి కలలకు చేయూత నిద్దామని వారికి నిజమైన గౌరవాన్ని అందిద్దాం అని పేర్కొన్నారు.ఇవాళ ఒక్కరోజే కాదు ప్రతి రోజూ కూడా మహిళలు గౌరవించుకుందామని అని ఈ సంధర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమానికి సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డితో పాటు ముఖ్య అతిథులుగా పాల్గొన్నకల్వకుర్తి సివిల్ కోర్టు సీనియర్ జడ్జి శ్రీదేవి, జూనియర్ జడ్జి కావ్య మాట్లాడుతూ ఇంత మంచి కార్యక్రమానికి ఇంత పెద్ద ఎత్తున సహకరిస్తున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూమహిళను ఉద్దేశించి వారి విలువైన సందేశాన్ని పంచుకున్నారు.మానవత ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ రమ్య విద్యార్థినుల పట్ల ప్రత్యేక శ్రద్ధతో వారికి ఎంతో విలువైన సూచనలు ఇచ్చి,ముందుండి ఈ కార్యక్రమాన్ని నడిపించి, విజయవంతం చేసిన సందర్భంగా డాక్టర్ రమ్యకి వారి టీం సభ్యులకు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలోకెజిబివి ఎస్.ఓ రమాదేవి,మానవతా ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ రమ్య, డాక్టర్ శరత్,మిత్ర ఫౌండేషన్ చంద్రకాంత్ రెడ్డి,శృతిలయా కల్చరర్ అకాడమి చిత్తరంజన్ దాస్తో పాటు, ఫౌండేషన్ సభ్యులు సందీప్,జగన్, శ్రీకాంత్,లతో పాటు కలశాల ఉపాధ్యాయులు మరియు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## మహిళా సాధికారతే సమాజ అభివృద్ధికి పునాది

### బిజెపి జగిత్యాల జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు సురతాని భాగ్యలక్ష్మి

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) మార్చి 8
మహిళా సాధికారతే సమాజ అభివృద్ధికి పునాది అని బిజెపి జగిత్యాల జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు సురతాని భాగ్యలక్ష్మి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని రాయికల్ లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ, మహిళలు అన్ని రంగాల్లో ముందడుగు వేస్తూ సమాజాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ సందర్భంగా ఏఎన్ఎం లు విజయలక్ష్మి, భాగ్యలక్ష్మి, జుబేదా ఫాతిమా, సరిత, ఆశా వర్కర్లు విజయలక్ష్మి, వసంత లను, మెప్మా ఆర్పి లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, బాలికలు పాల్గొన్నారు.



## మహిళ స్త్రీశక్తి స్వరూపిణీ

### -మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి.

### -ప్రగతి ప్రిన్సిపాల్ బాలె జయశ్రీ శేఖర్

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) మార్చి 8
మహిళ స్త్రీశక్తి స్వరూపిణీ అని, మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ప్రగతి హై స్కూల్ ప్రిన్సిపాల్ బాలె జయశ్రీ శేఖర్ అన్నారు. రాయికల్ పట్టణం లో ప్రగతి ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజునే కాకుండా ప్రతీ రోజు మహిళలు వారి అభివృద్ధిని గుర్తు చేసుకోవాలని అన్నారు. మహిళలు తలుచుకుంటే కానిదేది లేదని, ప్రతీ మహిళ సమాజాన్ని నడిపించే శక్తిగా ఎదగాలన్నారు. ప్రతీ మహిళ విజయం అన్ని రంగాలలో అభివృద్ధి చెందడానికి శాయశక్తుల కృషి చేయాలన్నారు. ప్రపంచంలో సగభాగానికి పైగా మహిళలే ఉన్నారని, ఎన్నోరంగాల్లో ముందుండి స్ఫూర్తిగా నిలుస్తున్నారని తెలిపారు. కేక్ కట్ చేసి మహిళ ఉపాధ్యాయిని బృందానికి, విద్యార్థినిలకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థినిలు ప్రదర్శించిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ నిఖిల్ కుమార్ ఉపాధ్యాయ బృందం,విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## పదిమందికి ఉపాధి కల్పించే విధంగా మహిళలు ఎదిగారని.. మాజీ మేయర్

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి..( సంగిశెట్టి ధనుంజయ్ నేత ) ..మార్చి : 8 ...
మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 31వ డివిజన్లో ఏర్పాటుచేసిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న లిటిపిసిసి ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి పాల్గొని మాట్లాడుతూ... మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. మహిళలు ఆర్థికంగా ఎదిగే విధంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందని, ఇందిరమ్మ రాజ్యం, ప్రజా ప్రభుత్వం వచ్చిన వెనువెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పించి, ఉచిత ప్రయాణమే కాకుండా ఆ బస్సులకు ఓనర్లుగా మహిళలను చేయడం ప్రజా ప్రభుత్వం చేపట్టిన విజయమని అన్నారు. ప్రతి మహిళ ఆర్థికంగా ఎదగాలని, ప్రతి కుటుంబం అభివృద్ధి చెందాలని, అన్ని రంగాల్లో వారిని ముందంజలో ఉంచాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని ఫ్రీ ప్రయాణం నుంచి బస్సు ఓనర్లుగా మహిళలను మార్చామని పదిమందికి ఉపాధి కల్పించే విధంగా మహిళలు ఎదిగారని, ఇందిరా శక్తి క్యాంటీన్, పెట్రోల్ బంకులు, మహిళా సంఘాలకు వ్యాపారం ఏర్పాటు చేసుకోవడానికి ప్రభుత్వము వడ్డీ లేకుండా రుణ సదుపాయం కల్పిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాము గౌడ్, గిరి ముదిరాజ్, అమృత నాయుడు, పద్మశ్రీ, సుగుణ, సునీత గౌడ్, కవిత, పద్మవతి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ విగ్రహాన్ని అవమానించిన దుండగులను శిక్షించాలి

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) మార్చి 8
జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని కోరుట్ల క్రాసింగ్ వద్ద గల అంబేద్కర్ కాంస్య విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. సారంగాపూర్ మండలం నాగు నూరు గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి చెప్పుల దండ వేసిన దుండగులను గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలనిఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు మళ్లీ పునరావృతం చూడాలని డిమాండ్ చేశారు.ఇట్టి కార్యక్రమంలో చెంగలి గంగాధర్, ఆకు రాజేందర్, బైరి రాజేందర్, బురం నర్సయ్య, ముక్కెర శ్రీనివాస్, జై భీమ్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.



## సీకింద్రాబాద్ డిసిసి జనరల్ సెక్రటరీగా అబ్దుల్ మన్నన్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మర్చి 8..... తార్నాక నాగార్జున నగర్ ప్రాంతానికి చెందిన మహమ్మద్ అబ్దుల్ మన్నన్ సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రటరీగా నియమితులైనారు. ఈ మేరకు డిసిసి మైనార్టీ డిపార్టుమెంట్ చైర్మెన్ మహమ్మద్ మోసిన్ ఖురేషీ నియామకపు ఉత్తర్వులను జారీ చేశారు. ఈ సందర్భాన్ని పురష్కరించుకుని శనివారం మాజీ ఎంపి అంజన్ కుమార్ యాదవ్ ను అబ్దుల్ మనన్ మర్యాదపూర్వకంగా కలిసారు. అంజన్ కుమార్ యాదవ్ మన్నన్ ను అభినందించారు. ఈ సందర్భంగా అబ్దుల్ మనన్ మాట్లాడుతూ డిసిసి జనరల్ సెక్రటరీగా అవకాశం కల్పించిన కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకులు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, మహేష్ కుమార్ గౌడ్, డిప్యూటీ మేయర్ ఎం. శ్రీలతశోభన్ రెడ్డి,నేతి కార్ సురేష్ లాల్ తదితరులకు ప్రత్యేక కృతజ్ఞతలుతెలియజేశారు.సికింద్రాబాద్నియోజకవర్గ లో పార్టీ పటిష్టతకు కృషి చేస్తానన్నారు.





## రోడ్డు ప్రమాద బాధితురాలికి 11 లక్షల పరిహారం అందజేయాలి

### జిల్లా లోక్ అదాలత్ చైర్మన్

మిర్యాలగూడ, మార్చి 8:–( వార్త మిర్రర్) మిర్యాలగూడ పట్టణం కోర్టు సముదాయంలో శనివారం నిర్వహించిన లోక్ అదాలత్ రోడ్డు ప్రమాద బాధితురాలికి 11 లక్షల రూపాయలు పరిహారంగా చెల్లించాలని ఐదో అదనపు జిల్లా జడ్జి, అదాలత్ చైర్మన్ జి. వేణు అవార్డు జారీ చేశారు. దామరచర్ల మండలం రాళ్లవాగుతండాకు చెందిన యువతి దీరవత్ మీనాను వాడపల్లి వద్ద లారీ ఢీకొని చేతి మీదుగా పోవడంతో చేయి పూర్తిగా తొలగించారు. కోర్టులో కేసు నడుస్తూనే ఉంది. లోక్ అదాలత్ లో ఇన్సూరెన్స్ అధికారులను పిలిపించి పరిహారం చెల్లించాలని కోరడంతో రూ.11లక్షలు ఒప్పుకున్నారు. ఈ సందర్భంగా ఎడిజె వేణు మాట్లాడుతూ మిర్యాలగూడలో 3 కోర్టుల్లో న్యాయాధికారులు లేని కారణంగా పూర్తి స్థాయిలో లోక్ అదాలత్ నిర్వహించలేక పోతున్నామని, ఆయినా ఆయా కేసుల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. లోక్ అదాలత్ ద్వారా రాజీ చేసుకుని పరిష్కరించుకోవాలని ఆయన తెలిపారు. అదాలత్ లో సీనియర్ సివిల్ జడ్జి సుజయ్, రెండో స్పెషల్ కోర్టు మేజిస్ట్రేట్ శ్రీదేవీ, ఎపిపిఓ దీపారాణి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జి.రామకృష్ణారెడ్డి, ఉపాధ్యక్షుడు ఎండి.ఇబ్రహీం, కోశాధికారి పవన్ కుమార్, స్పెషల్ ఎజిపి శ్రీధర్ గౌడ్, గోదాల వెంకట్ రెడ్డి, లింగంపల్లి శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

# గాంధీభవన్‌లో జూలూరి ధనలక్ష్మికి సత్కారం

**జూలూరి ధనలక్ష్మి బాల నారాయణ గౌడ్ సత్కరించిన పీసీసీ జనరల్ సెక్రెటరీ ప్రేమలత**

**మహిళలను గౌరవించే సమాజం నిత్యంసస్యశ్యామలంగా ఉంటుంది**

**ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన మహిళగా ఇందిరా గాంధీ**

**అంతర్జాతీయ మహిళా దినోత్సవం లోపీసీసీ జనరల్ సెక్రెటరీ ప్రేమలత**



దేవరకొండ మార్చి 08 వార్త మిర్రర్ :::::: మహిళలను గౌరవించే సమాజం నిత్యం సస్యశ్యామలంగా ఉంటుందని ప్రగాఢంగా విశ్వసించే కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో ఆడపడుచులకు పెద్దపీట వేస్తున్నారని పీసీసీ జనరల్ సెక్రెటరీ ప్రేమలత అగర్వాల్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా హైదరాబాదులోని గాంధీభవన్లో మహిళా దివస్ కార్యక్రమానికి పీసీసీ జనరల్ సెక్రెటరీ ప్రేమలత అగర్వాల్ జాతీయ రాష్ట్ర మహిళ నాయకులతోపాటు భారత్ జోడోయాత్రి టిపిసిసి ప్రచార కమిటీ కార్యనిర్వాహక సభ్యురాలు రాష్ట్ర మహిళా సర్పంచుల ఫోరం అధ్యక్షురాలు తాటి కోల్ గ్రామ మాజీ సర్పంచ్ జూలూరు ధనలక్ష్మి బాల నారాయణ గౌడ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళా సంఘాలు రాష్ట్ర జిల్లా స్థాయి మహిళలతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా జూలూరు ధనలక్ష్మి బాల నారాయణ గౌడ్ ఉద్దేశించి మాట్లాడుతూ రాహుల్ గాంధీతో భారత్ జోడోయాత్రలో పాల్గొని మహిళా శక్తి ని దేశమంతా వ్యాపింప చేశారని ఆమె తెలిపారు. మహిళలు అభ్యున్నతి కోసం ఆమె అందించిన సేవలు మరువలేని అని గ్రామాలలో మహిళలను చైతన్య పరచడానికి గ్రామస్థాయి నుండి దేశ స్థాయిలో అదేవిధంగా ప్రపంచంలోనే ముఖ్య విద్యాలయం వారు గౌరవ డాక్టరేట్ పట్టాలు ఇవ్వడం గొప్ప విషయం అని ఆమె అన్నారు. అదేవిధంగా రాజకీయంగా రాష్ట్రంలో కీలకపాత్ర పోషిస్తున్నారని ఆమె తెలియజేశారు. అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఆమెను శాలువాతో సత్కరించి మెమొంటోను అందజేశారు. ఈ సందర్భంగా జూలూరు ధనలక్ష్మి బాల నారాయణ గౌడ్ మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన మహిళగా గుర్తింపు పొందిన ఇందిరా గాంధీ అని ఆమె వారసత్వాన్ని కొనసాగిస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆమె అన్నారు.తెలంగాణలోని మహిళలు అన్ని రంగాల్లో సమగ్రాభివృద్ధి సాధించే దిశగా వివిధ బృహత్కరమైన కార్యక్రమాలను చేపడుతూ తమది మహిళా పక్షపాత ప్రభుత్వమని సగర్వంగా నిరూపించుకుంటోంది అని ఆమె తెలియజేశారు.తెలంగాణ మహిళల సాధికారిత కోసం వారిని ఆర్థికంగా బలోపేతం చేయాలనే దృఢ సంకల్పంతో అభయ హస్తంతో ముందుకు సాగుతున్నది కాంగ్రెస్ ప్రభుత్వం అని, ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఏడాది మార్చి 8న మహిళా దినోత్సవాన్ని నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తోంది అని ఆమె అన్నారు.ఓ చారిత్రాత్మక ఉద్యమమే మహిళా దినోత్సవంగా మారింది. పనిగంటలు తగ్గించమని కోరుతూ మహిళలు చేపట్టిన ఉద్యమం దేశ దేశాల్లో మహిళా దినోత్సవంగా ఉద్భవించింది అని నేటి సమాజంలో మహిళలు ఎన్నో అవకాశాలను అందిపుచ్చుకుంటున్నారు అని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## డిండి పోలీస్ స్టేషన్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**మహిళా కానిస్టేబుల్ సత్కరించిన ఎస్సై రాజు**

డిండి మార్చి 08 వార్త మిర్రర్ :: దేవరకొండ నియోజకవర్గం డిండి మండలం స్థానిక పోలీస్ స్టేషన్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా దిండి మండల ఎస్సై రాజు ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్లోని మహిళ కానిస్టేబుళ్లు నికిత అనూష లను శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్సై రాజు మాట్లాడుతూ మహిళలు దివ్యశక్తి స్వరూపిణులని, మహిళలు లేనిదే సమాజ అభివృద్ధి లేదని వారన్నారు. మహిళా సాధికారత కోసం మనమంతా పోరాడాలని, బాల్యవివాహాలు, గృహహింస, మహిళలపై అనుచిత ప్రవర్తన, అక్రమరవాణా అరికట్టాలని అని వారు అన్నారు. మహిళలు సమాజంలో మూలస్తంభాలని, వారి స్వశక్తీకరణ, భద్రత కోసం మహిళలంతా కలిసి పనిచేయాలనిఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎస్‌పిఆర్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్సీలో స్వయం పరిపాలన

**పాఠశాలలో గవర్నర్ గా ఆకట్టుకున్న కుంచకూరి శాన్వి**

**సమాజంలో విద్యార్థులకు స్వీయ అనుభవం తెలుస్తుంది**



దేవరకొండ మార్చి 08 వార్త మిర్రర్ : దేవరకొండ పట్టణంలోని స్థానిక తాటి కోల్ రోడ్డు ఎస్ పి ఆర్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్సీ హయ్యర్ హైస్కూల్లో శనివారం నాడు ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్గా కుంచకూరి శాన్వి పట్టణంలోని స్థానిక బస్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి భారీ ర్యాలీగా పాఠశాలకు రావడం అందర్నీ అలరించింది. ఈ స్వయం పరిపాలనలో భాగంగా సీఎంగా గౌతమ్ ఎంపీగా హేమంత్ కుమార్ విద్యాశాఖ మంత్రి గా జెస్సికా ఎమ్మెల్యేగా కృతిక కలెక్టర్గా జానీ జాయింట్ కలెక్టర్ గా నిహారిక ఆర్జేడిగా రేణు శ్రీ డి ఈ ఓ గా మోక్షిత ఆర్డిఓ గా విష్ణు ప్రియ ఎంఈఓ గా తన్విసాగర్ ప్రిన్సిపాల్ గా విస్తృత వైస్ ప్రిన్సిపల్ గా మహమ్మద్ అబ్దుల్ రెహమాన్ గా వ్యవహరించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ లు మాట్లాడుతూ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులుగా పాత్ర వహించి పాఠశాలలోని మిగతా విద్యార్థులకు పాటలు బోధించడం జరిగిందన్నారు. దీనివల్ల నిజ జీవితంలో కూడా సమాజంలో ఏ విధంగా ఉండాలనే విషయంలో స్వీయ అనుభవం ద్వారా విద్యార్థులకు స్వయంగా తెలుస్తుందని తెలిపారు. విద్యార్థులు అందరూ వారి జీవితంలో ఒక లక్ష్యాన్ని ఎంచుకొని అది నెరవేర్చుకునే విధంగా కృషి చేయాలని తెలియజేశారు. ముఖ్యంగా పదవ తరగతి చదివే విద్యార్థులకు వారి పై చదువులకు తొలిమెట్టుగా భావించి కష్టపడి చదివి పాఠశాలకు మరియు వారి తల్లిదండ్రులకు పేరు తీసుకొచ్చే విధంగా అందరు ఉత్తీర్ణులు కావాలని పాఠశాల పేరు చిరస్థాయిగా నిలపాలని తెలియజేశారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలపై ముఖ్య ప్రదర్శనలు, అనంతరం విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్పిఆర్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్సీ డైరెక్టర్లు వాస శ్రావణ్ కుమార్, సిహెచ్.లింగం పి.మహేష్ వెంకట్ రెడ్డి శ్రీనివాస్ అరుణ స్పందన రాధ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు

దేవరకొండ మార్చి 08 వార్త మిర్రర్ : దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ భవనంలో శనివారం నాడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చిత్రియాల పిఎసిఎస్ చైర్మన్ జాల నరసింహారెడ్డి స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్విటి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు 100 200 మీటర్ల పరుగు పందెం తో పాటు కొన్ని ఆటలను నిర్వాహకులు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిలు మాట్లాడుతూ మహిళలందరికీ ముందుగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రపంచవ్యాప్తంగా వివిధ రంగాలలో మహిళలు సాధించిన విజయాలకు గుర్తుగా వారిని గౌరవించడానికి అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకుంటామని ఆయన అన్నారు మహిళా దినోత్సవం అనేది ఒక వేడుక కంటే ఎక్కువ అని ప్రతి మహిళలో దాగి ఉన్న శక్తి సామర్థ్యాల జ్ఞాపకం అని మన దేశంలో మహిళా వ్యవస్థాపకులు కేవలం వ్యాపారాలు మాత్రమే కాకుండా భవిష్యత్తులను కూడా రూపొందిస్తున్నారని వారు అన్నారు మహిళలు పురోగతి సాధించాలంటే ఒంటరి ప్రాంతమే కాకుండా సమిష్టిగా కృషి చేయాల్సి ఉంటుందని ఇది వ్యవస్థాగత అడ్డంకులను ఛేదించడానికి ఆర్థికపరమైన వృత్తిపరమైన అభివృద్ధికి మహిళ సామర్థ్యాన్ని గుర్తించడానికి ఉపయోగపడుతుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో పాటలకు గెలుపొందిన మహిళలకు బహుమతులను అందజేశారు. అనంతరం అత్యంత ప్రతిభ కనబరిచిన మహిళలకు చాలు సత్కరించి మెమోటోలోని అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తల్ల శ్రీధర్ గౌడ్ కోశాధికారి కృష్ణ కిషోర్ రాపోలు నిరంజన్ లీగల్ అడ్వైజర్ ఉమా మహేష్ పంతులాల్ నాయక్ బత్తుల అమర్ వైయస్ కరుణాకర్ చందు నాయక్ ఏఈ సన్నీ ఆర్గనైజింగ్ సెక్రటరీ తాళ్ల సురేష్ ముత్యాల రవి కరాటే మాస్టర్ శ్రీను డాన్స్ మాస్టర్ జగన్ లచ్చిరాం పీఈటి లు చరణ్ సంధ్య వినోద్ మౌనిక రాదా భవాని శైలజ పద్మ సంధ్య రేణుక అనూష కృష్ణవేణి అరుణ నిర్మల శోభ జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పొన్నారంలో ఉపాధి హామీ పని స్థలాల్లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



మందమర్రి మార్చి 8: వార్త మిర్రర్ ప్రతినిధి : అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను మండలంలోని పొన్నారం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. పొన్నారం గ్రామ పరిధిలోని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో విధులు నిర్వహిస్తున్న కూలీల సమక్షంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా కేకును కోసి ఉపాధి కూలీలకు అందజేసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఫీల్డ్ అసిస్టెంట్ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు ఈద లింగయ్య మాట్లాడారు. స్త్రీ, అమ్మగా, చెల్లిగా, అక్కగా ఇలా ఎన్నో పాత్రలు సమర్థవంతంగా పోషిస్తూ సామాజిక, రాజకీయ, ఆర్థిక, శాస్త్ర సాంకేతిక రంగాలలో సమాన అవకాశాలు సాధిస్తూ అన్ని రంగాలలో పురుషులకు దీటుగా రాణిస్తున్నారని ఆయన అన్నారు. ఈ సందర్భంగా మహిళలందరికీ అంతర్జాతీయ మహిళ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పొన్నారం మాజి సర్పంచ్ సంకె లక్ష్మి, గ్రామస్థులు దుర్గం సారిక, సురిమల్ల పద్మ, గడ్డం రోజా, గుర్రం మంజుల, బొలిశెట్టి సునీత, వేల్పుల సువర్ణ, వేల్పుల లక్కమ్మ, దుర్గం స్వరూప, బండారి సరిత, ఉపాధి కూలి మహిళలు పాల్గొన్నారు.

## ఏర్పుల గాలయ్య ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



**సంస్థాన్ నారాయణపుర్,మార్చి 08(వార్త మిర్రర్ నెట్వర్క్ ఇంచార్జ్ ఉప్పల వెంకటేష్): యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపుర్ మండల అల్లందేవిచెర్వు గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏర్పుల గాలయ్య అనారోగ్యం కారణంగా నిమ్స్ హాస్పటల్ లో చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకొని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ తరుపున పరామర్శించి, 5000 రూపాయలను ఆర్థిక సహకారం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యకులు భాత్క శేఖర్ యాదవ్, ఏనుగు వేంకటట్ రెడ్డి, ఐఎన్టీసియు మండల ఉపాధ్యకులు గుండు రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.**

## ప్రయాగ్ రాజ్ యాత్రికునికి సన్మానం



వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) మార్చి 8 : జగిత్యాల జిల్లా రాయికల్ నుంచి ప్రయాగ్ రాజ్ కు సుమారు రెండు వేల కిలోమీటర్లు ద్విచక్ర వాహనం పై వెళ్లి వచ్చిన ఉపాధ్యాయులు తాటిపాముల రమేష్ ను టీచర్ ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి శని వారం సన్మానించారు. రెండున్నర రోజుల్లో వెళ్ళిరావడం పట్ల అభినందించారు. ఈ కార్య క్రమంలో పిఆర్టియు టిఎస్ జిల్లా అధ్యక్షులు బోయినిపెల్లి ఆనంద్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి యాళ్ల అమర్నాథ్ రెడ్డి, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కన్నవేని మల్లారెడ్డి, ఉట్నూరి మహేష్, వీరబత్తిని రాజగోపాల్, గుర్రం శ్రీనివాస్, రాయికల్ అధ్యక్షులు అంతడుపుల గంగారాజం, ప్రధాన కార్యదర్శి రాపర్తి నర్సయ్య లు పాల్గొన్నారు.



## అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఎందుకు జరుపుకోవాలి

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) మార్చి 8 : యత్ర నార్యస్తు పూజ్యంతే రమంతే తత్ర దేవతా యత్రైతాస్తు న పూజ్యంతే సర్వాస్తత్రఫలా: ఎక్కడ స్త్రీలు గౌరవించబడతారో అక్కడ దేవతలు పూజలందుకొంటారు. ఎక్కడ స్త్రీలు గౌరవించబడరో అక్కడ ఎంత గొప్ప సత్కార్యాలైననూ ఫలించవు అని మనుస్మృతి తెలుపుతుంది. మహిళా దినోత్సవం ఎలా మొదలైంది అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్మిక ఉద్యమం నుంచి పుట్టుకొచ్చింది. దీనిని ఐక్యరాజ్య సమితి గుర్తించి, ప్రతి ఏటా నిర్వహిస్తోంది. అడ్డా మీద పనిచేసే కూలీల్లో కూడా ఆడ-మగ తేడాలు చూస్తున్నారు. మగాడికి ఒక కూలీ, అంతకంటే తక్కువగా మహిళకు కూలి డబ్బులు ఇస్తున్నారు. ఇప్పుడే ఇలా ఉందంటే, వందేళ్ల కిందట స్త్రీల పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. ఒకప్పుడు వెట్టి చాకిరీ చేసింది వీళ్లే. పురుషుడు 10 గంటలు పనిచేస్తే, స్త్రీ మరో 2 గంటలు అదనంగా పనిచేయాలనే రూల్ ఉండేది. వేతనం మాత్రం పురుషుడి కంటే తక్కువ. అంతేకాదు, ఒకప్పుడు మహిళలకు ఓటు హక్కు కూడా లేదు. ఈ అసమానతల నుంచి పుట్టిందే మహిళా ఉద్యమం. తమకూ కొన్ని హక్కులు కావాలంటూ న్యూయార్క్ లో 15వేల మందికి పైగా మహిళలు ధర్నా చేశారు. 1908లో జరిగిందిది. ఆ తర్వాత ఏడాదికి అమెరికాలోని సోషలిస్ట్ పార్టీ మహిళలకు కొన్ని హక్కులిచ్చింది. దీనికి గుర్తుగా జాతీయ మహిళా దినోత్సవాన్ని ప్రకటించింది. అయితే దీన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లాలనే ఆలోచన క్లారా జెట్కిన్ అనే మహిళది. 1910లో జరిగిన ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆఫ్ వర్కింగ్ విమెన్ సదస్సులో ఆమె ఈ ప్రతిపాదన చేశారు. 1911లోనే జర్మనీ, స్విట్జర్లాండ్ లాంటి దేశాల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించినప్పటికీ.. ఐక్యరాజ్య సమితి మాత్రం దీన్ని 1975లో గుర్తించింది. ఐరాస గుర్తింపు తర్వాత ఇది ప్రపంచవ్యాప్తమైంది. 1917.. రష్యాలో జోరుగా యుద్ధం సాగుతున్న సమయం. పురుషులకు ఎక్కువ ఆహారం, మహిళలకు తక్కువ ఆహారం ఇచ్చేవారు. అలా సరిగ్గా భోజనం అందక ఎంతోమంది మహిళలు చనిపోయారు. దీంతో ఆహారం కోసం ఉద్యమం వచ్చింది. ఏకంగా అప్పటి రష్యా చక్రవర్తి తన సింహాసనాన్ని వదులుకోవాల్సి వచ్చింది. అప్పుడు తాత్కాలికంగా ఏర్పాటైన ప్రభుత్వం, మహిళలకు ఆహారంతో పాటు, ఓటు వేసే హక్కు ఇచ్చింది. గ్రెగోరియన్ క్యాలెండర్ ప్రకారం అది మార్చి 8. అలా అంతర్జాతీయ మహిళా దినోత్సవం పేరిట ప్రపంచవ్యాప్తంగా నిరసనలు, ధర్నాలు చేసేవారు మహిళలు. తమ హక్కుల కోసం పోరాడే వారు. ఆ తర్వాత కొన్నాళ్లకు అది వేడుకగా మారిపోయింది.



## వేసవికాలంలో త్రాగునీరు, విద్యుత్తుపై తగు చర్యలు తీసుకోవాలి

మిర్యాలగూడ, మార్చి 8:-( వార్తమిర్రర్) : నల్గొండలో వేసవి కాలంలో త్రాగునీటి సరఫరా, నీటి పారుదల, విద్యుత్ సరఫరాల పై శనివారం నల్లగొండ కలెక్టరేట్ లో జరిగిన సమీక్షా సమావేశంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ జిల్లా అధికారులతో మాట్లాడి ప్రస్తుత వేసవి కాలంలో ఉమ్మడి జిల్లాలో త్రాగునీటి సమస్య రాకుండా, విద్యుత్ కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కోదాడ శాసన సభ్యురాలు పద్మా ఉత్తంకుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి లను శాలువాలతో సత్కరించి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. నల్గొండ, సూర్యాపేట, భువనగిరి జిల్లాల అధికారులతో వేసవి కాలంలో త్రాగునీటి సరఫరా, నీటి పారుదల, విద్యుత్ సరఫరాలపై సమావేశంలో జిల్లా ఇన్చార్జ్, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,ఆర్ అండ్ బి,సినిమాటోగ్రఫీ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, దేవరకొండ, నకిరేకల్, నాగార్జునసాగర్, తుంగతుర్తి, భువనగిరి ఎమ్మెల్యేలు బాలునాయక్, వేముల వీరేశం, కుందూరు జైవీర్ రెడ్డి, మందుల సామెల్, కుంభం అనిల్ కుమార్ రెడ్డి, వేసవి కాలంలో ఉమ్మడి జిల్లాలో త్రాగునీటి సమస్య రాకుండా, విద్యుత్ కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

## మిర్యాలగూడ డివిజన్ పరిధిలో సిఐ, ఎస్ఐల బదిలీలు

మిర్యాలగూడ మార్చి 8:- (వార్త మిర్రర్) : నల్లగొండ జిల్లా మిర్యాలగూడ సబ్-డివిజన్ లో సిఐ, ఎస్ఐల బదిలీలు జరిగాయి.మిర్యాలగూడ రూరల్ సీఐగా పిఎన్డీ ప్రసాద్ ,మిర్యాలగూడ ఒన్ టౌన్ సీఐగా మోతిరాం, టూ టౌన్ సీఐగా జి. సత్యనారాయణ ప్రస్తుత మిర్యాలగూడ రూరల్ సీఐ వీరబాబు,2 టౌన్ సీఐ నాగార్జునను మల్టీజోన్ 2 IG ఆఫీస్ కు మల్టీజోన్ 2 ఐజీ కార్యాలయానికి అటాచ్ చేశారు. అదేవిధంగా వాడపల్లిఎస్ఐగా కె.శ్రీకాంత్ రెడ్డి, మిర్యాలగూడ రూరల్ ఎస్ఐ గాఎం.లక్ష్మయ్య ఇక్కడ పనిచేస్తున్న పి.లోకేష్ ను ఐజీ ఆఫీస్ కి అటాచ్ చేశారు.

## శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి దేవాలయంలో ధ్వజస్తంభ ప్రతిష్టాపన

ఎల్బీనగర్,8 మార్చి : ఎల్బీనగర్ నియోజకవర్గం వనస్థలిపురం డివిజన్ హుడా కాలనీ ఫేస్-2 లో కొలువుదీరినటువంటి శ్రీశ్రీశ్రీ పోచమ్మతల్లి దేవాలయంలో ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవ ఉత్సవాలు శనివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ధ్వజస్తంభ దాతలు భవాని రాజశేఖర్ విజయ, భవాని ప్రమోద్ కుమార్ అనిత దంపతులు, ఆలయ కమిటీ ప్రతినిధులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శనివారం తెల్లవారుజామున వేద పండితుల ఆధ్వర్యంలో ప్రారంభమైనటువంటి గణపతి పూజ, పుణ్యవచనము, అంకురార్పణ, పంచగవ్యప్రాశన, రక్షాబంధనం, యాగశాల ప్రవేశం, వాస్తుహనం, రుద్రహవనం నక్షత్ర, నవగ్రహ, మూల మఠంప ఆరాధన, జలాధివాసం, మంగళహారతి, మంత్రపుష్పం తదితర పూజ మహోత్సవాలు భక్తుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన ప్రసాద కార్యక్రమం నిర్వహించారు. మూడు రోజులపాటు జరిగే ఉత్సవాల్లో సోమవారం ఉదయం ఆలయ ప్రాంగణంలో ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవం ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతల రవికుమార్ గుప్తా, హుడా కాలనీ అధ్యక్షులు గాండ్ల ఆనంద్ రాజ్, ఆలయ కమిటీ అధ్యక్షులు ఎన్ రాములు, ఆలయ కమిటీ సభ్యులు ఎం శ్రీనివాసరావు, కే సతీష్ కుమార్ గుప్తా, ఏ నాగేష్, జి వెంకట్, ఆలయ పూజారులు, భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.